ప్రజాజ్యోతి ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శుక్రవారం | 7 | మార్చి | 2025 | పేజీలు: 6

## మే 4న నీట్ పరీక్ష

### పరీక్ష కేంద్రాలను గుర్తించి నివేదిక అందించాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

2

### ఎల్ఆర్ఎస్ క్రమబద్దీకరణ ఫీజు మార్చి నెలాఖరు వరకు చెల్లిస్తే

# 25 శాతం రిబేటు

### ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 6, (ప్రజా జ్యోతి)** ఎల్ ఆర్ ఎస్ 2020 స్కీమ్ క్రింద ప్లాట్ల క్రమబద్ధీకరణ కో సం దరఖాస్తు చేసుకున్న దర ఖాస్తుదారుల కొరకు ప్రభుత్వం 25 శాతం రిబెట్ తో కూడిన చెల్లింపు విధానాన్ని తెచ్చినం దున ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీ కరణ ఫీజును మార్చి నెలాఖ రు లోపు చెల్లిస్తే 25 శాతం రిబే టు వర్తిస్తుందని ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకోవాల ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఈ విషయాన్ని ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారు లకు వివరిస్తూ, రిబేట్ సదుపా యం సద్వినియోగం చేసుకునే లా చూడాలని సంబంధిత అ ది కారులను ఆదేశించారు. గు రువారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పా టు చేసిన ఎల్ ఆర్ ఎస్ సమా వేశంలో లే అవుట్ యజమా నులు, డెవలపర్స్, మున్సిప ల్, పంచాయితి, రిజిస్ట్రేషన్, రెవెన్యు అధికారులతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి తో కలి సి సమావేశం నిర్వహించి అభి ప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ అనధికార లేఅవుట్ క్రమబద్దికరణ కు రాష్ట్ర ప్రభు త్వం అవకాశం కల్పించిందని ఈ నెల 31 వ తేదీలోగా చేసు కుంటే 25 శాతం రాయితీ ఇ స్తుందని జిల్లాలోని అర్హులంద రూ సద్వినియోగం చేసుకోవా లని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ – 2020 క్రింద రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులు వచ్చాయని, గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసి న మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ అయిందని తెలిపారు. ఎల్ ఆర్ ఎస్ ..మిగతా 2లో




### రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీల్లో

# 'చరిత్ర' విద్యార్థులు

### బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ఎంపిక

### గిరిజన సంప్రదాయ వాయిద్యాలపై పరిశోధన

### అభినందించిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది

### అభివృద్ధి పనులకు

# నిధులు కేటాయించండి

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ కార్యదర్శికి వినతి



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 6, (ప్రజా జ్యోతి)** అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ కార్యద ర్శి డా.ఎ.శరత్ ను ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ కోరారు. గు రువారం ఆయన ఛాంబర్ లో కలసి వినతి పత్రం అందజేశా రు. ఈ సందర్భంగా ఉట్నూర్ మండల కేంద్రంలోని నూతన ఐటిడిఎ భవన నిర్మాణానికి 15కోట్లు, నూతన స్టడీ సర్కిల్ నిర్మాణానికి 2 కోట్లు,నూతన రాజ్ గోండు సేవ సమితి గు స్సాడి గుట్ట వద్ద నూతన భవన ..మిగతా 2లో



## మే 4న నీట్ పరీక్ష

### పరీక్ష కేంద్రాలను గుర్తించి నివేదిక అందించాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 6, (ప్రజా జ్యోతి)** మే 4 న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్ ) ఉంటుందని, ఈ యూజి పరీక్ష ని ర్వాహణ కోసం జిల్లాలో పరీక్షా కేంద్రాలను గుర్తించి రిపోర్ట్ స మ ర్పించాలని జిల్లా కలెక్టర్ రా జర్షి షా సంబంధిత అధికారు లను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో మే4న జరగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్ యూజి -2025 పరీక్ష నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం తో కలసి పాల్గొన్నా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీట్ అర్హత పరీ క్ష కోసం పరీక్ష కేంద్రాలను జిల్లా లో గల కేంద్రీయ విద్యాలయా లు, ప్రభుత్వ పాఠశాలలు, క ళాశాలలు, రైల్వే స్కూల్స్,ఆర్మీ స్కూల్స్, ఇంజనీరింగ్ కళాశా లలు, సిబిఎస్ఈ విద్యాల యాలు, ఏకలవ్య మోడల్ రెసి డెన్సియల్ పాఠశాలలను సం దర్శించి అందులో ఉన్నంటు వంటి మౌలిక వసతులు, అలా గే చేపట్టాల్సిన చర్యల పై తక్ష ణమే నివేదిక అందించాలని ఆదేశించారు. నీట్ పరీక్ష నిర్వా హణ కోసం పరీక్ష కేంద్రాల ఎం పికకు నియమ నిబంధనల ప్ర కారం అందులో ఉండాల్సిన మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. జిల్లాలో అభ్యర్థులు పరీక్ష రాసే వీలున్నందున పరీక్ష నిర్వహణ రోజున అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా పరీక్ష రాసేందుకు వీలుగా బెం చీలు, కుర్చీలు, తాగునీరు, మూత్రశాలలు, సీసీ కెమెరాల పనితీరు, తరగతి గదులు, లై టింగ్, ఫ్యాన్లు, విద్యుత్ సరఫ రా, తదితర సౌకర్యాలను ప ర్యవేక్షించి కేంద్రాలలో మౌలిక సదుపాయాలపై నివేదిక అం దించాలని ఆ నివేదిక ఆధారం గా తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందని, అలాగే ప్రతి గదికి 24 మంది అభ్యర్థులు పరీక్ష రాసేలా గదులు ఉండాల ని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలా దే వి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, ఆర్ డి ఓ వినోద్ కుమార్, డిఈఓ డిఐఈఓ, ప్రిన్సిపల్స్, తదిత రులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

మొదటి పేజీ తరువాయి...

నిర్మాణానికి 1కోటి రూపా యలు, పాత ఉట్నూర్ నుండి కొమ్ముగూడ వరకు రోడ్డు నిర్మా ణానికి నిధులు కేటా యించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖానా పూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం నిరంత రం కృషి చేస్తుందన్నారు.

## ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ఫీజు మార్చి నెలాఖరు వరకు చెల్లిస్తే

# 25 శాతం రిబేటు





మొదటి పేజీ తరువాయి...

ప్రక్రియను సులభ తరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుం ది. ఎల్ ఆర్ఎస్ ప్లాట్ రిజిస్ట్రే షన్ సమయంలో రుసుము చె ల్లించి క్రమబద్ధీకరణ చేసుకో వ చ్చని తెలిపారు. జిల్లాలో నా లుగు వేలకు పైగా మున్సిపల్, మూడు వేలకు పైగా గ్రామ పం చాయితీలకు ఫ్రీ ఇంటిమేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. 26, ఆగస్టు 2020 సంవత్సరంలో అప్లికేషన్ చేసుకున్నవారు, పు రపాలక, సంబంధిత కార్యాల యాల్లో సంప్రదించి తమ ప్లా టును రెగ్యులైజ్ చేసు కోగలర న్నారు. సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణీత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ ఆర్ ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీక రిస్తారన్నారు.ప్రతి ఒక్కరూ త ప్పనిసరిగా క్రమబద్ధీకరణ చే సు కోవాలనీ, ఈ నెల 31 వ తేదీ వరకు ప్రభుత్వం అందిం చిన అవకాశాన్ని వినియోగిం చు కొని 25% రాయితీ పొందా లన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ వినోద్ కుమార్, ము న్సిపల్ కమిషనర్ సీవియన్ రాజు, డి ఎల్ పిఓ ఫణీంద్ర, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీల గెలుపు మరింత ఉత్సాహన్ని నింపింది

### వెంకటేశ్వర్ గౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు

**ప్రజాజ్యోతి మార్చి 06(చెన్నూరు)** ఎమ్మెల్సీల గెలుపు తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యానికి అద్దం పట్టేలా చూపిస్తూ, తమతో పాటు యావత్ తెలంగాణా బీజేపీ కార్యకర్తల్లో మరింత ఉత్సాహన్ని నింపిందని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం రోజున బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, చెన్నూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు జాడి తిరుపతి ఆధ్వర్యంలో చెన్నూర్ కొత్త బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా మరియు గాంధీ చౌక్ లలో బాణా సంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, టీచర్ ఎమ్మెల్సీ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మా కార్యకర్తలు నాయకులు అహర్నిశలు పార్టీ గెలుపు కోసం కష్టపడ్డారని గుర్తు చేస్తూ, దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం, కార్యకర్తల కృషి ఫలితంగా నేడు బీజేపీ పార్టీ ఎన్నికల్లో భారీ విజయాన్ని నమోదు చేసిందని, కాంగ్రెస్ పార్టీ పట్టబద్రులకు ఎన్నో ప్రలోభాలకు గురిచేసిన కూడా లొంగకుండా భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపించడం జరిగిందనీ, ఇంతటి భారీ మెజారిటీతో గెలిపించిన ఆదిలాబాద్ కరీంనగర్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రులకు పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో ఇదే ఉత్సాహంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా భారతీయ జనతా పార్టీ సత్తా చాటుతుందని వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యుడు శివకృష్ణ, మాజీ కౌన్సిలర్ కమ్మల శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు కేవీఎం శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మ శ్రీపాల్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు తలారి రాజు, కోటపల్లి మండల ఇన్చార్జి కాసెట్టి నాగేశ్వరరావు, కోటపల్లి మాజీ అధ్యక్షుడు మంత్రి రామయ్య , బీసీ మోర్చా అధ్యక్షుడు కడప శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షుడు కాయిత రాజేశ్వర్, మాణిక్ రౌత్ శంకర్, కట్ల సత్యం, కాయిత వెంకటేష్, సురేష్ గురు స్వామి, శ్రీవర్ధన్, వెంకట్, సుధీర్, పిల్లలమర్రి రాజబాపు తదితరులు పాల్గొన్నారు.




## మొక్కజొన్న పంట క్షేత్ర ప్రదర్శన



**బోథ్, మార్చ్ 6 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రానికి చెందిన రైతు ఆర్ టి వి ప్రసాద్ కు చెందిన చేన్లో మొక్కజొన్న పంట క్షేత్ర ప్రదర్శన ను క్యాస్పియన్ కంపెనీ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి ఏలేటి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ క్యాస్పియన్ మొక్కజొన్నను వాడడం వల్ల అధిక దిగుబడులను పొందవచ్చని తెలిపారు. అలాగే చీడపీడలను తట్టుకునే రోగనిరోధక శక్తి కలిగి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితులలో ఈ కంపెనీ మొక్కజొన్నను వాడడం వల్ల అత్యధిక దిగుబడును రైతులు పొందుతున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా ఎత్తు తక్కువగా ఉండి పంట పడిపోకుండా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రమేష్ బాబు, వివిధ గ్రామాల రైతులు, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీల్లో 'చరిత్ర' విద్యార్థులు

**బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ఎంపిక**
**గిరిజన సంప్రదాయ వాయిద్యాలపై పరిశోధన**
**అభినందించిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది**




**బెల్లంపల్లి, మార్చి 06(ప్రజాజ్యోతి)** ఉన్నత విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలల విద్యార్థులకు హైదరాబాదులో నిర్వహించిన జిజ్ఞాస పోటీలకు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ వెల్లడించారు.

**గిరిజన వాయిద్యాలపై విద్యార్థుల పరిశోధన**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జిజ్ఞాస కోఆర్డినేటర్ మరియు చరిత్ర విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ నర్రా ఏకాంబరం పర్యవేక్షణలో బిఎ ద్వితీయ, తృతీయ సంవత్సరాల విద్యార్థులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని "గిరిజన సంప్రదాయ వాయిద్యాలు-విశిష్టత" అనే అంశంపై పరిశోధన చేశారు. ఇందుకుగాను జిల్లాలోని పలు గిరిజన ప్రాంతాలకు వెళ్లి ఆయా వాయిద్యాలను పరిశీలించి వాటి తయారీ విధానం మరియు పని విధానం గురించి తెలుసుకున్నారు. ఈ వివరాలన్నింటినీ పొందుపరిచి పరిశోధన ప్రాజెక్టును కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ కు రాష్ట్రస్థాయి పోటీల ఎంట్రీ కి గాను పంపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఈ పరిశోధన అంశం ఎంపిక అవడంతో ఈనెల 5వ తేదీన పర్యవేక్షకులు డాక్టర్ ఏకాంబరం ఆధ్వర్యంలో ఆరుగురు విద్యార్థులు కే మౌనిక, డి వెంకటలక్ష్మి, జి అభినయ, కే దీపిక, ఎండి ఫౌజియా, ఎం అర్చన లు హైదరాబాదులోని రూసా భవనంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలకు తరలి వెళ్లారు. అక్కడ రాష్ట్రస్థాయి పర్యవేక్షకుల సమక్షంలో తాము చేసిన పరిశోధన గురించి వివరించారు. ఈ సందర్భంగా వారి ప్రశంశలను అందుకున్నారు.

**సర్వత్రా అభినందనలు**

ఇంతటి ఘనతను సాధించిన పర్యవేక్షకులు డాక్టర్ ఏకాంబరం మరియు విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, తోటి విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు. ఈ విషయం తమ కళాశాలకు ఎంతో గర్వకారణం అని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ హర్షం వ్యక్తం చేశారు.

# గంజాయిని కలిసికట్టుగా అరికడదాం




**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**
**గంజాయి పండించడం, వాడ డం చట్టరీత్యా నేరం**
**జిల్లా ఎస్పీ గౌష్ ఆలం**
**ప్రతి కళాశాల లో ఆంటీ డ్రగ్ కమిటీల ఏర్పాటు చేయాలి**
**విద్యార్థినీ, విద్యార్థులకు యు వతకు అవగాహన తప్పనిసరి**
**గంజాయి నిర్మూలనకు వివిధ శాఖల అధికారులతో సమీక్ష**
**సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 6, (ప్రజా జ్యోతి)** గంజాయి సాగు చేయడం, వా డడం చట్ట రిత్యా నేరమని, గం జాయిని కలిసి కట్టుగా అరి క డదాం అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం లు పిలుపునిచ్చారు. ప్రతీ కళాశా ల లో గంజాయి పట్ల విద్యార్థిని విద్యార్థుల కు అవగాహన త ప్పనిసరి గా ఉండాలని, ప్రతీ కళాశాల లో యాంటీ డ్రగ్ కమి టీ లు ఏర్పాటు చేయాలని అన్నారు.గురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్ కార్యాలయం లో వివిధ శాఖల అధికారులతో మాదక ద్రవ్యాల నిర్మూలనకై సమీక్షా సమావేశాన్ని నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గౌష్ ఆలం, అదనపు క లెక్టర్ శ్యామలాదేవి, ఉట్నూ ర్ సబ్ కలెక్టర్ యువరాజ్, శిక్షణ ఐఏఎస్ అభిజ్ఞాన్ పోలీసు, మెడికల్, కళాశాల అధ్యాప కులు, ట్రాన్స్పోర్ట్, ఎక్సైజ్ శా ఖల అధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలన, గంజాయి నిర్మూల న ఆదిలాబాద్ జిల్లాలో సమిష్టి గా కృషి చేయడం వల్ల నిర్మూ లించవచ్చని తెలిపారు. ప్రతి కళాశాల లో ఆంటీ డ్రగ్ కమి టీలను ఏర్పాటు చేసి, పోలీ సు, తల్లిదండ్రులు విద్యార్థులు, అధ్యాపకులు కమిటీలో ఉండే విధంగా చూసుకోవాలని తెలి పారు. విద్యార్థులకు ప్రతి వా రం గంజాయి వల్ల మాదక ద్ర వ్యాల వల్ల కలిగే అనర్ధాలు పై అవగాహన కార్యక్రమాలు ని ర్వహిస్తూ చైతన్యపరచాలని సూచించారు. ఎవరైనా గంజా యి లేదా మాదకద్రవ్యాలతో వ్యసనాలకు అలవాటు పడి బానిసైనట్లయితే వారికి స్థానిక డి అడిక్షన్ సెంటర్లలో చేర్పించి బాగు చేయాలని సూచించా రు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గాంజాయ్ పండించిన, గంజా యి వాడిన చట్టపరమైన కేసు లు నమోదు చేపట్టడం జరుగు తుందని, దళారులు మాయ మాటలు నమ్మి గంజాయి పం డించడం చట్టరీత్యా నేరమని, ప్రభుత్వ పరంగా వచ్చే లబ్ధిని కోల్పోతారని, ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లా లో గంజాయి నిర్మూలనకై పటి ష్టమైన నిఘా వ్యవస్థ అమలు లో ఉందని, ఆదిలాబాద్ గుం డా ఎలాంటి గంజాయి రవాణా జరిగిన వెంటనే గంజాయిని స్వాధీన పరచుకొని,గాంజాయి తరలిస్తున్న వారిపై కేసులు న మోదు చేయబడతాయని తెలి యజేశారు.గంజాయి రవాణా కు పాల్పడినట్లయితే చట్టపర మైన శిక్షలు తప్పవని హెచ్చ రించారు. అదేవిధంగా పిల్లల కు 18 సంవత్సరములోపు ఉ న్న వారికి నిషేధిత డ్రగ్స్ మెడి కల్ షాపు లో ప్రిస్క్రిప్షన్ లే కుండా అందించకుండా తగు చర్యలను తీసుకోవాలని, మ ద్యం షాపులను, మద్యాన్ని అందించకుండా చర్యలను తీ సుకోవాలని తెలియజేశారు.



# ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలి

**బోథ్ ఎంపీడీవో ఎల్ రమేష్**

**బోథ్, మార్చ్ 6 (ప్రజా జ్యోతి)** జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలని గురువారం బోథ్ ఎంపీడీవో ఎల్ రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బోథ్ మండలంలోని దన్నూరు బి అందురు గ్రామాలలోని జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పనుల పరంగా నాణ్యతతో ఉండేటట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా భూగర్భ జలాలను పెంపొందించే ఫారం పాండు కందకల్లాంటి పనులను చేపట్టాలని తెలిపారు. అలాగే పనులను టెక్నికల్ ఫీల్డ్ అసిస్టెంట్లు పకడ్బందీగా జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో టెక్నికల్ అసిస్టెంట్లు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.





## పత్తి రైతు పట్ల ప్రభుత్వ
# నిర్లక్ష్యం సిగ్గుచేటు

### సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు చంద్రశేఖర్

**ప్రజాజ్యోతి మార్చి 06(చెన్నూరు)** దేశానికి వెన్నెముక లాంటి రైతు పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా నేడు రైతు కన్నీరు పెట్టాల్సిన దుస్థితి నెలకొంటుందని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు చంద్రశేఖర్ చెన్నూరు పట్టణ కేంద్రంలోని తాపీ మేస్త్రి సంఘ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఉమ్మడి జిల్లాలో పత్తి రైతులను అధికారుల అండదండలతో దళారులు విపరీతంగా దోచుకుంటున్నారని, పండించిన పత్తిని అమ్ముకోవడానికి కూడా చెన్నూరు నియోజకవర్గంలో రైతులు కన్నీళ్లు పెడుతున్నారని, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఆయన కుమారుడు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పత్తి రైతుల ఆవేదనను పట్టించుకోకపోవడం సిగ్గుచేటని, రైతుల బాగోగులు చూడాల్సిన కనీస బాధ్యత స్థానిక నాయకులకు లేకుండా పోయిందని ఆయన ఆరోపించారు. పత్తి రైతుల ఆవేదనను పట్టించుకోని నాయకులు, అధికారుల తీరును ఉపేక్షించేది లేదని, పత్తి రైతులకు ఎర్రజెండా అండగా నిలిచి దళారుల దోపిడీ నుండి పత్తి రైతులను కాపాడే దిశగా ఎర్రజెండా అండగా రైతుల పక్షాన పోరాడతామని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. చెన్నూరు మండల కార్యదర్శి నెన్నెల సమ్మయ్య, పట్టణ కార్యదర్శి సుంకరి చందు, నాయకులు సూత్రం నారాయణ, దుర్గం శంకర్ బడికల మధునయ్య తదితరులు పాల్గొన్నారు.

## హైబిజ్ అవార్డుకు ఎంపికైన ఎస్ హెచ్ జి సభ్యురాలు




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్6 ,(ప్రజాజ్యోతి)** మార్చి 8 మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతీ ఏటా ప్రధానం చేసే 'షి ఇన్స్ పైర్' ఆరవ ఎడిషన్ అవార్డుల్లో భాగంగా నిర్మల్ జిల్లా సోన్ మండలం పాక్ పట్ల గ్రామానికి చెందిన శ్రీ వినాయక మహిళా స్వయం సంఘ సభ్యురాలు సంఘెం పుష్పలతకు పాడి ఉత్పత్తులు, చీరలు, మహిళా ఉత్పత్తులను తయారు చేసినందుకు గానూ ఉత్తమ మహిళా వ్యాపారవేత్తగా హైబిజ్ అవార్డు లభించింది. ఈ నెల 8న మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాదులో డిఆర్డిఓ విజయలక్ష్మి తో కలిసి ఆమె రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క చేతుల మీదుగా అవార్డును అందుకోనున్నారు.

# ఉపాధి హామీ పనులు వేగిరం చేయాలి






**జైనూర్, మార్చి 6 (ప్రజా జ్యోతి)** ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని జైనూర్ ఎంపీడీవో సుధాకర్ రెడ్డి అన్నారు. ఆయన గురువారం మండలంలోని దుబ్బగూడా బ్రిడ్జిగూడా జంగం గ్రామాల్లో సందర్శించి ఉపాధి హామీ పనులను, నర్సరీలను గ్రామపంచాయతీ అంగన్వాడీ నూతన భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతికూలికి పని కల్పించాలని కూలీల సంఖ్య తగ్గకూడదని ఆయన కోరారు. కొలతల ప్రకారంగా పనులు చేయాలని ఈ వార్షిక సంవత్సరంలో పనులన్నీ పూర్తి చేయాలని ఎంపీడీవో ఈజీఎస్ ఉద్యోగులకు సూచించారు. భవనాల నిర్మాణంలో నాణ్యత లోపించకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు కోరారు నర్సరీలో మొక్కల పెంపకం ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మోహన్ ఈజీఎస్ ఎంపిఓ నగేష్ టెక్నికల్ అసిస్టెంట్లు రాజలింగు, సురేందర్ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ సుభాష్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు
# నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలి





### జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 6, (ప్రజా జ్యోతి)** పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఏ ర్పాట్లు చేయాలని జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా ఆదేశించారు. గు రువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చీ ఫ్ సూపరింటెండెంట్ లు, డిపా ర్టుమెంటు అధికారులు, తదిత రులు సమావేశానికి హాజర య్యారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ ఈ నెల మా ర్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12-30 వరకు ప దవ తరగతి పరీక్షలు నిర్వహిం చడం జరుగుతుందని తెలిపా రు. పరీక్ష హాలులోకి సెల్ ఫోన్ల ను ఎలక్ట్రానిక్ గూడ్స్, గడి యారాలు, తదితర పరికరాలు అనుమతించబడవని స్పష్టం చేశారు.పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడంలో చీఫ్ సూపరింటెండెంట్లు ప్రధా న బాధ్యత వహించాలని ఆదే శించారు. జిల్లా వ్యాప్తంగా మొ త్తం 52 పరీక్ష కేంద్రాలు ఏర్పా టు చేయడం జరిగిందని, వాటి లో మొత్తం 10106 మంది వి ద్యార్థులు పరీక్షలకు హాజరవ నున్నట్లు తెలిపారు.రెగ్యులర్ విద్యార్థులు బాలురు.5058, బాలికలు 4993, మొత్తం. 10051 పరీక్ష లు రాయ ను న్నారని తెలిపారు. ప్రైవేట్ వి ద్యార్థులు బాలురు 32 బాలి కలు 23, మొత్తం 55 గ్రాండ్ మొత్తం 10,106 ఉన్నారని వివరించారు. జిల్లా ఎస్పీ మా ట్లాడుతూ ప్రశ్నా పత్రాలను భ ద్రపరిచేందుకు 14 కేంద్రాలలో పోలీస్ స్టేషన్లు ఏర్పాట్లు, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధిం చి గట్టి పోలీసు బందోబస్తు ఏ ర్పాటు చేయడం జరుగుతుం దనీ తెలిపారు. కేంద్రం వద్ద అ త్యవసర మందులు, ఓఆర్ ఎస్ ప్యాకెట్లు, ఆశా వర్కర్ ఏఎన్ఎం లను, సిబ్బంది అం దుబాటులో ఉంచాలని, పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొ ని బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశిం చారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యా ర్థులు సరైన సమయంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సులు నడపాలని సూచిం చారు. ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసేందుకు వీలుగా ఫ్లయింగ్ స్క్వాడ్, సి ట్టింగ్ స్క్వాడ్లను నియమించి నట్టు కలెక్టర్ తెలపారు. మాస్ కాపీయింగ్ జరగకుండా ఇన్వి జిలేటర్లు, చీఫ్ సూపరింటెండెం ట్లు చూడాలన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో మహిళా కాని స్టేబుల్ తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని, అధికారు లం దరూ సమన్వయంతో పరీక్షల ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసు కోవాలని సూచించారు.

## ఎంపి వంశీ కృష్ణ చిత్ర పటానికి క్షీరాభిషేకం

**మందమర్రి , మార్చి 06 ( ప్రజాజ్యోతి):** మందమర్రి చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి, ఎంపి వంశీ కృష్ణల చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకుడు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ ఎంపి, ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో రైల్వే అధికారులతో మాట్లాడటం వల్ల కాజీపేట్ నుండి బల్లార్షకు రైలు తిరిగి ప్రారంభం కానుందని ప్రజల సౌకర్యార్థం సమస్యను పరిష్కరించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బియ్యపు రవి కిరణ్, రామసాని సురేందర్, పానుగంటి లక్ష్మణ్, ధనుక్ రాజేష్, చోటు, గణేష్, మహేష్, జీవన్, రాజేష్, చింటూ, శేఖర్, సుజిత్, అశ్రఫ్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ భద్రత దినోత్సవం సందర్భంగా సాయి భోజన్

## బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ






**బెల్లంపల్లి, మార్చి 06(ప్రజాజ్యోతి)** జాతీయ భద్రత దినోత్సవం సందర్భంగా అప్రమత్తత మన ధ్యేయం సురక్షితమైన సమాజం మన లక్ష్యంతో భద్రత కల్పిస్తారని స్మరిస్తూ బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ గుప్తదాత సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ –రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం–అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్–రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ గార్లు తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు,జేరిపోతుల చంద్రకళ సేవకులు ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కట్ట రామ్ కుమార్,ఆర్.ఎం.పి డాక్టర్ పేరం రమేష్, ఆరెల్లి కుమార్, పోతరాజుల తిరుపతి, ఎండి యూసఫ్, ఎస్ డి జిలాని, ఎస్ డి షహీన్ కాడపాక మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విక్షిత్ భారత్ యూత్ పార్లమెంట్-వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఫర్ విక్షిత్ భారత్ అనే అంశంపై వక్తృత్వ పోటీలు

## నలందా డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ కె.పున్నారావు

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 6, (ప్రజా జ్యోతి)** ఈ నెల 15,16 న అదిలాబాద్, నిర్మల్, కె బి ఆసిఫాబాద్ జిల్లాల జాతీయ ఈవెంట్ కై విద్యార్థుల కోసం వక్తృత్వ పో టీ లు నిర్వహించడం జరుగు తుందని, మై భారత్ పోర్టల్ https://mybharat.gov.in ద్వారా మార్చి 9 లోగా పేర్లు నమోదు చేసుకోవాలని నలందా డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ కె.పున్నా రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15,16 తేదీలలో నలంద కళా శాల ప్రాంగణంలో నిర్వహించ బడే జాతీయ ఈవెంట్, ఆది లాబాద్, నిర్మల్, కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల విద్యార్థు ల కోసం ఒక దేశం ఒకే ఎన్ని క, విక్షిత్ భారత్‌కు మార్గం సు గమం అనే అంశంపై జిల్లా స్థా యి వక్తృత్వ పోటీలని నిర్వ హించేందుకు దేశంలోని ఎం పిక చేసిన 300 డిగ్రీ కళాశాల ల్లో అదిలాబాద్ జిల్లా లోని నలంద డిగ్రీ కళాశాల నోడల్ కళాశాల గా ఎంపిక కావడం జరిగిందనీ, ఈ ఈవెంట్ ము ఖ్య ఉద్దేశ్యం విధాన రూపక ల్పన, పాలన, జాతీయ ప్రసం గంలో యువతను నిమగ్నం చేయడం అని పేర్కొన్నారు. గరిష్టంగా 18 నుండి 25 సంవ త్సరాల మధ్య వయస్సు గల డిగ్రీ విద్యార్థులు ఒక నిమిషం (25 ఎంబి) కంటే తక్కువ ని డివి గల వీడియోను అప్‌లోడ్ చేయడం ద్వారా మై భారత్ పోర్టల్(https://mybharat. gov.in))లో మార్చి 9 వ తేదీ లోగా తమను తాము నమో దు చేసుకోవాలని , వివిధ కళాశాలల నుండి మై భారత్ పోర్ట ల్ లో నమోదు చేసుకున్న వి ద్యార్థులు ఆదిలాబాద్ జిల్లా మా వలలోని నలంద డిగ్రీ కళా శాలలో ఈ నెల మార్చి 15, 16 న జరిగే వక్తృత్వ పోటీల కు ఉదయం 10.00 హాజరు కావాలని కోరారు. గరిష్టంగా మూడు నిమిషాల పాటు ఒకే అంశంపై మాట్లాడాలని, మొద టి 10 మంది విద్యార్థులు ఈ నెల 17 న రాష్ట్ర స్థాయి పోటీ లో పాల్గొనేందుకు నామినేట్ చే యబడతారని అన్నారు. ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మొదటిసారిగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవం తం చేయాలనీ కోరారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌష్ ఆలం

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 6, (ప్రజా జ్యోతి)** రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవా లని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం లు ఆ దేశించారు. గురువారం కలెక్ట రేట్ సమావేశ మందిరంలో రోడ్ సేఫ్టీ పై సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ జిల్లాలోని రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ గుర్తించాలని, ఎక్కువ గా ప్రమాదాలు జరిగే ప్రాంతాల లో నివారణ చర్యలు చేపట్టాల న్నారు. రంబుల్ స్టేప్స్, సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, స్పీడ్ లే జర్ గన్ ఏర్పాటు, డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించి రోడ్డు ప్ర మాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భం గా రోడ్డు ప్రమాదాలను తగ్గించ డానికి వివిధ రకాల చర్యలను చేపడుతూ ప్రజలలో అవగాహ న కార్యక్రమాలు నిర్వహించా లని ఎక్కువగా రోడ్డు ప్రమాదా లు జరుగుతున్న ప్రాంతాలైన హాట్స్పాట్లను గుర్తించి ఆ ప్రదే శాలలో సూచిక బోర్డులు ఏర్పా టు, సాయంత్రం సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహి స్తూ ఉండాలని తెలిపారు. జి ల్లాలో ధనోరా (బి), ఏమాయి కుంట, పులిమడుగు, పెర్కగూ డా, షాంపూర్, పొన్నారి, కుచు లాపూర్, హస్నాపూర్(కొడద్), ఆదిలాబాద్ పట్టణంలో కలెక్టర్ చౌక్, గర్ల్స్ హై స్కూల్, రిమ్స్ , ఆర్టీసీ బస్ స్టాండ్, రామాయి, చందా, రాంనగర్ హనుమాన్ టెంపుల్, మావల బస్ స్టాండ్, తిరుమల పెట్రోల్ పంప్, తదిత ర ప్రాంతాలలో పర్యవేక్షించి ప్ర పోజల్ పంపించాలని ఆర్ అం డ్ బి అధికారులని ఆదేశించా రు.



# సహజ వనరులను సంరక్షించాలి





**బోథ్, మార్చ్ 6 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని మర్ల పెల్లి గ్రామంలోని రైతు వేదికలో గురువారం అటవీశాఖ ఆధ్వర్యంలో ఝూరండ్ ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ సొసైటీ చైర్మన్ దశరథ్ ఠాకూర్ గ్రామ ప్రజలకు లక్క సేకరణ పై శిక్షణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రకృతి సహజ వనరులను రక్షిస్తూ పర్యావరణానికి తోడ్పడాలని పేర్కొన్నారు. అలాగే ప్రకృతిలో లభించే సహజ వనరైన లక్కాలాంటి అడవిలో నుండి వనరును సేకరించడం వల్ల ఉపాధికి ఊతంగా అవుతుందని తెలిపారు. ముఖ్యంగా నేడు వ్యవసాయపరంగా ప్రకృతి వైపరీత్యాల వల్ల సరియైన పంటలు పండని పరిస్థితులు కనిపిస్తున్నాయని చెప్పారు. దీంతో అడవి లాంటి అమ్మను కాపాడుకుంటూ దానిలో లభించే సహజ వనరులను ఉపయోగించుకున్నట్లయితే జీవన ఉపాధికి బాసటగా నిలుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్క టెక్నీషియన్ ఆఫీసర్ రమేష్ చంద్ర, ఎఫ్ఆర్ఓ, టి ప్రణయ్ కుమార్, ఎఫ్ ఎస్ ఓ లు, నాగోరావ్, ముంతాజ్, గోవింద్, జూనియర్ అసిస్టెంట్, పరశురాం, ఎఫ్ బి ఓ లు, సంధ్యారాణి, ధనరాజ్, నాగోరావ్, అనిల్, పలు గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి








## కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్6 ,(ప్రజాజ్యోతి).** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులతో పదవ తరగతి పరీక్షలపై కలెక్టర్ అభిలాష అభినవ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షల్లో జిల్లాలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఆదేశించారు. గత రెండు సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో నిలుస్తూ వచ్చామని, ఈ సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు. ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. నిరంతరం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ, విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. పరీక్షల కోసం సన్నద్ధానికి ప్రత్యేకంగా సమయసారిణి రూపొందించాలన్నారు. విద్యార్థులను మానసికంగా దృఢంగా చేసి పరీక్షలపై భయాన్ని తొలగించాలని తెలిపారు. పాఠాలను సులభంగా గుర్తుంచుకునే విధంగా మెలుకువలు నేర్పించాలన్నారు. సబ్జెక్టుల వారిగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులచే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున వంద శాతం విద్యార్థులు తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, తరచూ పాఠశాలకు హాజరు కాని విద్యార్థులను గుర్తించి ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులతో మాట్లాడి తరగతులకు హాజరయ్యేలా చూడాలన్నారు. ఉపాధ్యాయులు అధికారులు, ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణ, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు శాతానికి సంబంధించిన వివరాల నివేదికలను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. మార్కులను సులువుగా సాధించేందుకు అవకాశం ఉన్న గ్రాఫ్, టేబుల్స్, పటాలు, తదితర విషయాలలో విద్యార్థులకు మెలుకువను నేర్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, ఎంఈఓలు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీల ప్రత్యేక అధికారులు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాలశక్తి కార్యక్రమంలో భాగంగా క్విజ్ పోటీలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్6 (ప్రజాజ్యోతి).** జిల్లా యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాలశక్తి కార్యక్రమంలో భాగంగా కేజీబీవీ దస్తురాబాద్ పాఠశాలలోని విద్యార్థులకు ఎల్ డి ఎం రామ్ గోపాల్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత సైబర్ సెక్యూరిటీ గురించి క్విజ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ క్విజ్ కార్యక్రమంలో మొత్తం ఐదు జట్లు పాల్గొనగా విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండే పిల్లల్లో





ఆర్థిక అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే తల్లిదండ్రులకు డబ్బు యొక్క పొదుపు, పెట్టుబడి, రిస్క్, దుబారా ఖర్చులు చేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ తిరుపతి, పాఠశాల సిబ్బంది, సి ఎఫ్ ఎల్ వాలంటీర్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవంను విజయవంతం చేయండి

### తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 6, (ప్రజా జ్యోతి)** ఈ నెల 8 న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం లో ప్రతీ ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్ కోరారు. అదిలా బాద్ జిల్లా మావల మండలం కొమురం భీమ్ కాలనీలో తేదీ 8( శనివారం)న ఆదివాసి మ హిళా సంఘం, తుడుం దెబ్బ అనుబంధ సంఘాల ఆధ్వర్యం లో నిర్వహించే అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం, తో పాటు నిర్వహించే సభకు రావాలని కోరుతూ గురువా రం అదిలాబాద్ జిల్లా కేంద్రం లోని మున్సిపల్ కార్యాలయం లో పారిశుద్ధ్య కార్మికులను మర్యాద పూర్వకంగా కలిసి వా రితో మున్సిపల్ కార్యాలయం ఎదుట కరపత్రాలు విడుదల చేశారు. పారిశుద్ధ్య కార్మిక మ హిళలకు,





కార్మికులకు మున్సి పల్ అధికారులకు ఆదివాసి మహిళా సంఘం నాయకులు వారి నుదుట బొట్టు పెట్టి అం తర్జాతీయ శ్రామిక మహిళ ది నోత్సవ సభకు వచ్చి సభను విజయవంతం చేయాలని కో రుతూ, ఆహ్వానిస్తూ, ఆహ్వాన కార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలోగోడం గణేశ్ రాష్ట్ర కో కన్వీనర్ ఆదివాసి హక్కుల పోరాట సమితి (తు డుం దెబ్బ)గోడం రేణుక ఆదివాసి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు, ఉయికా ఇందిర ఆదివాసి మహిళా సం ఘం జిల్లా ఉపాధ్యక్షురాలు, సోయం లలిత బాయిడివిజన్ అధ్యక్షురాలు, అత్రం భుజంగ రావు ఆదివాసి రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు, కుడుమె త జంగు ఆదివాసీ నాయకు లు, కుమర రాజు, కినక శంకర్ ఆదివాసి నాయకులు తదిత రులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ అభ్యర్థి విజయంతో మండల కేంద్రంలో బిజెపి నాయకుల సంబరాలు

**నార్నూర్ మార్చ్ 06(ప్రజా జ్యోతి** ఉపాధ్యాయ పట్టభద్రుల బిజెపి పార్టీ అభ్యర్థులు కొమరయ్య అంజి రెడ్డి విజయం సాధించడంతో నార్నూర్ మండల కేంద్రంలో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణి చేశారు బిజెపి మండల అధ్యక్షులు భిక్కు రాథోడ్ మాట్లాడుతూ పట్టభద్రులు ఉపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు నార్నూర్ మండలం లో కాంగ్రెస్ పార్టీ నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు చేసి కూడా 40 ఓట్లు సాదించలేదన్నారని విమర్శిం చారు తెలంగాణాలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులూ రెడ్డి నాయక్ ప్రకాష్ చాళుర్కర్ తొడసం బండు భిక్కు రాథోడ్ మహేందర్ చౌహన్ తెలంగరావు రాంనివాస్ గజేందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్ ద్వితీయ సంవత్సరం మొదటి పరీక్షకు 97 శాతం హాజరు

### జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,మార్చి 06 (ప్రజా జ్యోతి):** ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు మొదటి రోజున 97శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం సెకండ్ లాంగ్వేజ్ పరీక్షకు సాధారణ 5 వేల 433 మంది హాజరు కావలసి ఉండగా 5 వేల 299 మంది, ఒకేషనల్ 638 మంది హాజరు కావలసి ఉండగా 615 మంది హాజరయ్యారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా కేంద్రాలలో పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు.